క్లుప్తంగా

ప్రముఖులకు టీజీవోస్ డైరీ అందజేత



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి డైరీ, క్యాలెండర్లు అందజేస్తున్న అధికారులు

సిరిసిల్ల కల్చరల్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన క్యాలెండర్, డైరీలను పలువురు ప్రముఖులకు శుక్రవారం అందజేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సంఘ నాయకులు క్యాలెండర్, డైరీని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి క్యాలెండర్, డైరీని అందించారు. సంఘం అధ్యక్షుడు సమరసేన్, కార్యదర్శి జబీఉల్లా, కోశాధికారి అమ్మద్ రసూల్, సంయుక్త కార్యదర్శులు శ్రీకాంత్, అనిల్, కార్యవర్గ సభ్యులు కవిత, శేఖర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఐఈవో శ్రీనివాస్

సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వరంగ కళాశాలలను బలోపేతం చేసే దిశగా అధ్యాపకులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్ లెక్చరర్లకు సూచించారు. ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. విద్యాప్రమాణాలను పెంచడంతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికాబద్ధమైన పనితీరు కనబరచాలన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనకశ్రీ విజయరఘునందన్, సంఘం నాయకులు సామల వివేకానంద, రమేశ్‌బాబు, దేవయ్య, రాజేశ్వర్‌రావు, రాజయ్య, చంద్రమౌళి, కనకయ్య, శ్రీనివాస్, రవీందర్, పాపారావు, గజానంద్, రాజు, మురళి, శశిధర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పద్మనగర్ దేశాయి బీడీ కంపెనీలో శుక్రవారం ప్యాకింగ్ కార్మికులతో కలిసి తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం (బీఎల్‌టీయూ) క్యాలెండర్‌ను రాష్ట్ర సహాయ కార్యదర్శి మోర అజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వం అందరికీ జీవనభృతి ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు జీవనభృతి ఇవ్వాలని కోరారు. దేశాయి బీడీ ప్యాకింగ్ కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్



తంగళ్లపల్లి: ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇళ్ల మంజూరుకోసం శుక్రవారం ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ సూపర్ చెక్ నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మొబైల్ యాప్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను తయారు చేస్తామని తెలిపారు.

ఎల్‌వోసీ మంజూరు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ శ్రీ వర్షిణికి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ప్రభుత్వం నుంచి రూ.2లక్షల 50 వేలు ఎల్‌వోసీ మంజూరైంది.

రైతులకు అవగాహన



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

ఇల్లంతకుంట : మండలంలోని పాత్తూరులో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఎరువుల యాజమాన్య పద్ధతులపై ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కే మదన్మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఐపీఎల్ రాష్ట్ర మేనేజర్ జాఫర్ మక్బూల్ వివరించారు. ఇల్లంతకుంట మండల వ్యవసాయ అధి కారి సురేశ్‌రెడ్డి, పాత్తూరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థుల ఆట వస్తువుల కోసం రూ.15వేలు విరాళంగా ప్రధానోపాధ్యాయుడు మనోహరచారికి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణహరి, ఎంపీడీవో సత్తయ్య, డీటీ సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు కొండాపురం బాల్‌రెడ్డి, రాంరెడ్డి, గౌస్, బాబు, నందికిషన్ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్ : వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద భక్తులు



వేములవాడరూరల్: ఎదురుగట్ల ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

వేములవారూరల్/చందుర్తి/ముస్తాబాద్/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ఇల్లంతకుంట/రుద్రంగి: ముక్కోటి ఏకాదశి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామునే ఆలయాల్లో భక్తులు బారులు తీరగా ఉత్తర ద్వార దర్శనం అవకాశం కల్పించారు. ఆలయాల్లో అభిషేకాలు, తదితర పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పలు ఆలయాల్లో వేంకటేశ్వరుడి కల్యాణం జరిపించారు. పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గంభీరావుపేట: రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రుద్రంగి : లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..



ఎల్లారెడ్డిపేట: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



చందుర్తి : బండపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..



కోనరావుపేట: మామిడిపల్లిలో స్వామివారి ఊరేగింపు



కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి–కొండాపూర్ గ్రామాల మధ్య ఉన్న తారురోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డున కేజీవీల్స్ వెళ్లడంతో శిథిలమైంది. ప్రమాదాలు జరగకుండా అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. – శ్రీనివాస్ గౌడ్, నిమ్మపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అంజయ్య, పంచాయతీ రాజ్ ఏఈ, సెల్ నెం. 9848518443

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వ్యసనాలకు బానిస కావద్దు



మాట్లాడుతున్న సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి

ఇల్లంతకుంట: యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. మండలంలోని వంతడుపులలో శుక్రవారం మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దన్నారు. మూఢ నమ్మకాలను వీడాలన్నారు. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, విలేజ్ పోలీస్ అధికారి అనిల్, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డీటీ సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గుండాడి రాంరెడ్డి, నంది కిషన్, మెండే శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆకట్టుకున్న 'ఫుడ్ ఫెస్టివల్'



సిరిసిల్ల టౌన్ : ఎంహెచ్‌ఆర్‌ఎస్ స్కూల్‌లో వంటకాల ప్రదర్శన

సిరిసిల్లటౌన్: సుభాష్‌నగర్ మెహెర్ శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు, అనేక రకాల వంటకాలు విద్యార్థులు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మినప కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఆకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంభీరావుపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. వివిధ రకాల వంటకాలను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. బాలురు పతంగులను ఎగురవేయడంలో పోటీపడ్డారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు ఆంజనేయులు శ్రావణ్, ఆది విష్ణు, మనోహర్, కృష్ణప్రసాద్, మహేశ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గిరిజన గురుకులం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ వైద్యసిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 133మందికి వైద్య పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు జ్వరంతో బాధపడుతున్న 18 మందికి రక్త, మూత్ర పరీక్షలు చేశారు. మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్, హెల్త్ అసిస్టెంట్ బాబు, ఏఎన్‌ఎంలు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



కేసీఆర్, కేటీఆర్‌తో సిరిసిల్ల బీఆర్‌ఎస్ నేతలు

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కే. తారకరామారావులను సిరిసిల్ల పార్టీ నేతలు శుక్రవారం కలిశారు. ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో వారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు మురళి, దార్ల సందీప్, శ్రీనివాస్ తదితరులున్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఏజీపీ

వేములవాడ: వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీగా బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్‌కుమార్ జిల్లా సెషన్ జడ్జి ప్రేమలతను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏజీపీకి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం

బోయినపల్లి: బోయినపల్లి సింగిల్‌విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట్రామారావు ఆధ్వర్యంలో మండలంలోని కొదురుపాకలో పలువురు యువకులు శుక్రవారం రక్తదానం చేశారు. సామజిక సేవలో భాగంగా రక్తదానం చేసిన యువకులను వెంకట్రామారావు అభినందించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో కొదురుపాక గ్రామంలోని ఆలయాల అభివృద్ధి, మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొలుమాల శంకర్, పెంజర్ల బాలమల్లు, నాగుల వంశీ, ముంజె సతీశ్‌గౌడ్, మందాల వరుణ్, బాలగోని వెంకటేశ్, మందాల వరుణ్, వంశీ తదితరులు ఉన్నారు.

వేములవాడ కేంద్రంగానే సమావేశాలు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య

వేములవాడరూరల్: రానున్న రోజుల్లో వేములవాడ కేంద్రంగానే సమావేశాలు ఏర్పాటు చేసుకుందామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పేర్కొన్నారు. వేములవాడ మున్నూరుకాపు సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమయ్యారు. దేవయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా వేములవాడలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు బాజినేని రాజేందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెదల సత్యనారాయణ, తోట శంకర్, సాయిని పాపన్న రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం



ముస్తాబాద్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కళాశాల నిర్వహణ ఎలా ఉందో విద్యార్థులు తెలిపారు. వారికి బహుమతులు అందజేస్తామని ప్రిన్సిపాల్ విజయ్ రఘునందన్, లెక్చరర్లు సునీత, రాజేశ్వర్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పండుగ



వేములవాడ: పట్టణంలోని మహా లక్ష్మీవీధిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మహాలక్ష్మి రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవం (ఎడ్ల పండుగ)లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. రైతులు ఎడ్లను పశు సంపదను తమ ఆస్తిగా భావిస్తారన్నారు.

అంబేడ్కర్ భవనం ప్రారంభం

పట్టణంలోని 19వ వార్డులో రూ.24 లక్షలతో నిర్మించిన అంబేడ్కర్ భవనాన్ని శుక్రవారం ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్ శిరీష, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు, అంబేడ్కర్‌నగర్ వాసులు, తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



కోనరావుపేట: రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను సెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు. నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అథ్లెటిక్స్, చెస్, బాస్కెట్ బాల్, క్రికెట్, యోగాలో 18 మంది పాల్గొన్నారు. వివిధ పోటీల్లో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులను సిరిసిల్ల మాజీ చైర్మన్ కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం అభినందించి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మండల విద్యాధికారి బి.మురళినాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

జిల్లాలోని సిరిస్లిల, వేములవాడ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠశాలల్లో శుక్రవారం ముందుస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రత్యేక వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బోయినపల్లి : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



చందుర్తి : నర్సింగాపూర్ పాఠశాలలో ..



గంభీరావుపేట: ముగ్గులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



వేములవాడరూరల్: హన్మాజిపేటలో భోగి మంటలు ..



వీర్నపల్లి : గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు



సిరిసిల్లలో పట్టణంలో..



ఎల్లారెడ్డిపేట పాఠశాలలో..



కోనరావుపేటలో..



తంగళ్లపల్లి : సారంపల్లి పాఠశాలలో ముగ్గుల పోటీలు

నియామకం

సిరిసిల్లటౌన్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సిరిసిల్ల నియోజకవర్గ కన్వీనర్‌గా వెంగళ శ్రీనివాస్ నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, టీయూఎఫ్ రాష్ట్ర కళాకారుల సంఘం కన్వీనర్ ఎల్లే పోశెట్టి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

భార్యపై దాడి చేసిన భర్తపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిరలో భార్యపై దాడి చేసిన సంఘటనలో శుక్రవారం భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంచెపు రజిత అనే వివాహితపై భర్త మల్లికార్జున్ గురువారం దాడి చేశాడు. అడ్డుగా వెళ్లిన రజిత మామ ఎల్లయ్యపై చేయి చేసుకున్నాడు. రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.